శుక్రవారం 26-4-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 317, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com

# నేడే రెండో దశ పోలింగ్

## పోలింగ్ రోజున మండే ఎండలు • భారత వాతావరణ శాఖ కీలక హెచ్చరిక

**ముందడుగు జాతీయం:**

దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల రెండో దశ పోలింగ్ శుక్రవారం జరగనున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను కేంద్ర ఎన్నికల సంఘం పూర్తి చేసి పోలింగ్ కు సర్వం సిద్ధమైంది. ఈసీ పోలింగ్ కు సిద్ధమవుతుండగా భారత వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల రోజున దేశ వ్యాప్తంగా ఎండలు భారీగా ఉంటాయని వెల్లడించింది. ఈ మేరకు భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. పలు రాష్ట్రాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఎక్కువగా ఉందని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఒడిశా, బిహార్, జార్ఖండ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రాగల ఐదు రోజులు వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ ను ఐఎండీ జారీ చేసింది.


రెండో విడత ఎన్నికలు దేశంలోని 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 లోక్ సభ స్థానాల్లో జరగనున్నాయి. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు ఓటు వేయడానికి వీలైనంత త్వరగా వెళ్లి వచ్చేయడం మంచిదని వైద్యులు చూసిస్తున్నారు. వృద్ధులు, గర్భిణీలు ఉదయానికి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. లేదంటే ఎండ ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున వడదెబ్బ తగిలే అవకాశాలు ఉంటాయని సూచించారు.






## మనకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే

02



## యూపీఎస్సీ 2025 పరీక్షల క్యాలెండర్ విడుదల

03



## మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారు

04

### మోడి, రాహుల్ ప్రసంగాలపై

# ఈసీ అసహనం

- రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఇరువురి ప్రసంగాలు
- రెండు పార్టీలకు ఎన్నికల సంఘం నోటీసులు




**ముందడుగు జాతీయం:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి విద్వేషపూరిత ప్రసంగాలతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల సంఘం తాజాగా నోటీసులు ఇచ్చింది. మిగతా 2లో

### నా రాజీనామా లేఖతో వస్తా..

# నువ్వు వస్తావా..?

- నువ్వు రాకపోతే తోక ముడిచినట్టే
- మరోసారి రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్



**ముందడుగు సిద్దిపేట:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు హరీశ్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈరోజు ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్థూపం దగ్గరకి నా రాజీనామా మిగతా 2లో

ముందడుగు
శుక్రవారం,
26-4-2024,
హైదరాబాద్

## మోడి, రాహుల్ ప్రసంగాలపై
# ఈసీ అసహనం

**మొదటిపేజీ తరువాయి**

దీనిపై ఫిర్యాదులు రావడంతో రెండు పార్టీలకు ఎన్నికల సంఘం తాజాగా నోటీసులు పంపింది. ఏప్రిల్ 29వ తేదీ ఉదయం 11 గంటల్లోగా దీనిపై వివరణ ఇవ్వాలంటూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేని ఈసీ ఆదేశించింది.

ఈ సందర్భంగా మోడి, రాహుల్ ప్రసంగాలపై ఈసీ అసహనం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులు ఎన్నికల నియమావళిని అనుసరిస్తున్నాయా లేదా అన్నది ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, అది పార్టీ బాధ్యత అని తెలిపింది. ముఖ్యంగా స్టార్ క్యాంపెయినర్ల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉన్నత స్థాయిల్లో ఉన్న వ్యక్తుల ప్రచార ప్రసంగాలు మరింత తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ప్రమాదం ఉంటుందని ఈసీ తన నోటీసుల్లో పేర్కొంది.

## నా రాజీనామా లేఖతో వస్తా..
# నువ్వు వస్తావా..?

**మొదటిపేజీ తరువాయి**

లేఖతో వస్తా..నువ్వు వస్తావా? అని హరీశ్‌రావు మరోసారి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన ర్యాలీలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. మెదక్ నుంచి రేవంత్ రెడ్డికి చాలెంజ్ వేస్తున్నా.. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అన్నాడు. శుక్రవారం ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్థూపం వద్దకు రాజీనామా లేఖతో వస్తున్నా.. నువ్వు వస్తవా..? రా దమ్ముంటే అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానన్నది నిజమైతే, బాండ్ పేపర్ మీద రాసిచ్చిన గ్యారెంటీలు అమలు చేసే మాట నిజమైతే.. గన్ పార్క్ వద్దకు రా. రాజీనామా లేఖలను మేధావుల చేతుల్లో పెడుదాం. ఆగస్టు 15 లోగా రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే నా రాజీనామా లేఖను తీసుకెళ్లి స్పీకర్‌కు ఇస్తారు. ఒక వేళ అమలు చేయకపోతే నీ రాజీనామా లేఖ గవర్నర్‌కు ఇస్తారు. నువ్వు దానికి సిద్ధమా అని అడుగుతున్నా. దమ్ముంటే రా. మాట మీద నిలబడే వ్యక్తివి అయితేరా.. నువ్వు రాకపోతే తోక ముడిచినట్టే అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## యువతలో పెరిగిన ఈసిగరెట్ల వినియోగం

- **బాలికలలో మద్యపాన వినియోగం పెరిగింది**
- **ఆందోళన వ్యక్తం చేసిన డబ్ల్యూహెచ్‌ఓ**

**ముందడుగు జాతీయం:**

కౌమారదశలో ఉన్నవారిలో ఆల్కహాల్, ఈసిగరెట్‌లను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ యూరోపియన్ శాఖ విడుదల చేసిన నివేదిక తెలిపింది. యూరప్, మధ్య ఆసియా, కెనడాలో 11, 13, 15 ఏళ్ల వయస్సు గల 2, 80,000 మంది యువకుల నుంచి సేకరించిన సర్వేలో వెల్లడైంది. ఈ పోకడల వల్ల యొక్క దీర్ఘకాలిక పరిణామాలు ఎదుర్కోనే ప్రమాదం ఉందని ఆరోగ్య సంస్థ తెలిపింది. ఇందులో 15 ఏళ్లలోపు వారిలో 57 శాతం మంది కనీసం ఒక్కసారైనా మద్యం సేవించారని.. అబ్బాయిలతో పోలిస్తే బాలికల సంఖ్య 59 శాతంగా ఉందని నివేదికలో పేర్కొంది. డబ్ల్యుహెచ్‌ఓ మొత్తం మద్యపానం అబ్బాయిలలో తగ్గింది.. కానీ, బాలికలలో అది పెరిగిందని పేర్కొంది. ప్రస్తుత వినియోగం విషయానికి వస్తే.. గత 30 రోజులలో కనీసం ఒక్కసారైనా తాగుతునట్లు వెల్లడైంది. 5 శాతం మంది బాలికలతో పోలిస్తే, 11 ఏళ్ల అబ్బాయిలలో ఎనిమిది శాతం మంది అలా చేసినట్లు నివేదించారు. కానీ, 15 సంవత్సరాల వయస్సులోని 38 శాతం మంది అమ్మాయిలు గత 30 రోజుల్లో కనీసం ఒక్కసారైనా మద్యం తాగినట్లు డబ్ల్యూహెచ్‌ఓ చెప్పుకొచ్చింది.

# మనకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే

- కాంగ్రెస్ పాలనలో ఎన్నో గోసలు పడ్డాం
- నేడు అడ్డగోలు హామీలు ఇచ్చి గెలిచింది
- భువనగిరి బస్‌యాత్రలో కేసీఆర్

**ముందడుగు భువనగిరి:**

తెలంగాణకు 1956 నుంచి ఇప్పటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ అని.. ఉన్న తెలంగాణను ఊడగొట్టి ముంచిందే ఈ కాంగ్రెస్ పార్టీ అని బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమర్శించారు.

భువనగిరిలో బీఆర్‌ఎస్ అధినేత బస్‌యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '58 ఏళ్లు గోసపడ్డాం. భోనగిరి, ఆలేరు, జనగామ ప్రాంతం ఎంత గోసల ఉంటుండే. నీళ్ల వ్యాపారం ఉంటుండే. నీళ్లవ్యాపారాలు ఉంటుండే. బిందెలుపట్టుకొని మోసుడు ఉంటుండే. ఎన్ని బాధలు అనుభవించాం. వలసలు పోవడం, పట్నం పోవడం, ఆటోలు నడుపుకోవడం. మన వ్యవసాయాలను మూలకుపెట్టడం. ఇలా అనేక రకాల బాధలుపడ్డాం' అంటూ గత కాంగ్రెస్ పాలనను కేసీఆర్ గుర్తు చేశారు.

ఇవాళ కాంగ్రెస్ ఏం చేసింది ? అడ్డగోలు హామీలు ఇచ్చింది. కేసీఆర్ రూ.10వేలు ఇస్తుండు కదా? మేం రూ.15వేలు ఇస్తాం. కేసీఆర్ లక్ష మాఫీ చేసిండు కదా? మేం రెండులక్షలు మాఫీ చేస్తమని చెప్పారా? రైతుబంధు అందరికీ వచ్చిందా ? రాలేదు కదా? అదికూడా ఉంటడో.. ఊడగొడుతరో తెలియడం లేదని కేసీఆర్ కాంగ్రెస్ సర్కారుపై కేసీఆర్ మండిపడ్డారు.



## లక్ష కోట్లు దాటిన క్రెడిట్ కార్డు
# లావాదేవీలు

**క్రెడిట్ కార్డులతో ఆన్‌లైన్‌లో తెగకొంటున్నారు**




**ముందడుగు జాతీయం:**

దేశంలో క్రెడిట్ కార్డు వినియోగదారుల సంఖ్య రోజురోజుకు భారీగా పెరుగుతోంది. ఆన్‌లైన్‌లో ఈతరహా లావాదేవీలు కూడా ఎక్కువయ్యాయి. ఆన్‌లైన్‌లో చేసే వ్యయాలు సరికొత్త గరిష్ఠాలకు చేరుకున్నాయి. ఈ ఏడాది మార్చిలో తొలిసారి రూ.1,04,081 కోట్ల మైలురాయిని అధిగమించాయి. 2024 ఫిబ్రవరిలో నమోదైన రూ.94,774 కోట్లతో పోలిస్తే 10 శాతం పెరగ్గా.. 2023 మార్చిలో నమోదైనరూ.86,390 కోట్లతో పోలిస్తే ఏకంగా 20 శాతం వృద్ధి నమోదైంది. ఆఫ్‌లైన్‌లో జరిగే పాయింట్ ఆఫ్ సేల్ (PoS) లావాదేవీలూ గణనీయంగా పెరిగాయి. గతేడాది మార్చిలో రూ.50,920 కోట్లుగా ఉన్న ఈ మొత్తం.. ఈ ఏడాది అదే సమయానికి రూ.60,378 కోట్లకు చేరింది. 19 శాతం వృద్ధి నమోదైంది. మొత్తంగా క్రెడిట్ కార్డ్ లావాదేవీలు 20 శాతం పెరిగి రూ.1,64,586 కోట్లకు చేరాయి. మరోవైపు దేశంలో క్రెడిట్ కార్డుల సంఖ్య సైతం 10.2 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం పెరిగింది.



# కనీసం 12 స్థానాల్లో బిజెపి గెలిపించాలి

- మరోసారి నరేంద్ర మోడీని ప్రధాని కావాలి
- మెదక్ బిజెపి సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా

**ముందడుగు మెదక్:**

దేశానికి మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో బిజెపిని గెలిపించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'బిజెపి విశాల జన సభ'లో ప్రసంగించారు. తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో బిజెపి గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందు కెళ్తున్నారు. మోడీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. బిజెపి అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం'' అని అమిత్‌షా అన్నారు.

ముందడుగు
శుక్రవారం, 26-4-2024, హైదరాబాద్

# నామినేషన్‌కు ఒక్క నిమిషం ఆలస్యం

## అభ్యర్థి అధికారి కాళ్లు మొక్కిన అనుమతించలే

**ముందడుగు కరీంనగర్:**

తెలంగాణలో లోక్ సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. నామినేషన్ ప్రక్రియ ముగిసే సమయంలో పెద్దపల్లి జిల్లాలో అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. నామినేషన్ వేసేందుకు వచ్చిన ఓ అభ్యర్థిని అధికారులు లోనికి అనుమతించలేదు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు ఒక్క నిమిషం నిబంధన అమలులో ఉన్న కారణంగా..ఆలస్యంగా నామినేషన్ వేయడానికి వచ్చిన దళిత బహుజన పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. దళిత బహుజన పార్టీ అభ్యర్థి మాతంగి హనుమయ్య నామినేషన్



వేయడానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చారు. దీంతో నోడల్ అధికారి నామినేషన్ వేయడానికి అనుమతించలేదు. నామినేషన్ వేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. మాతంగి హనుమయ్య నోడల్ అధికారి కాళ్లను మొక్కారు. అయినప్పటికీ సదరు అధికారి నామినేషన్ స్వీకరించకపోవడంతో ఆయన అక్కడ నుంచి వెనుదిరిగారు.

# యూపీఎస్సీ-2025 పరీక్షల క్యాలెండర్ విడుదల

## జనవరి 22 నుంచి ఫిబ్రవరి 11 వరకు ప్రిలిమినరీ

**ముందడుగు జాతీయం:**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వచ్చే ఏడాది నిర్వహించే పరీక్షల క్యాలెండర్‌ను విడుదల చేసింది. 2025లో చేపట్టే ఉద్యోగ నియామక పోటీ పరీక్షల తేదీలతో ప్రత్యేక చార్ట్‌ను విడుదల చేసింది. దీంట్లో 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ వరకు నిర్వహించే పరీక్షల తేదీలను పేర్కొంది. దీనిప్రకారం.. 2025 జనవరి 22 నుంచి ఫిబ్రవరి 11 వరకు సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు దరఖాస్తులు స్వీకరించి మే 25న పరీక్ష నిర్వహించనుంది. అలాగే, ఆగస్టు 22 నుంచి ఐదు రోజుల పాటు యూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి.




వీటితో పాటు సీబీఐ (డీఎస్పీ), ఇంజినీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమినరీ), సీఐఎస్ఎఫ్, ఎన్‌డీఏ, ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ ప్రిలిమినరీ, మెయిన్, సీడీఎస్, సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్, కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ తదితర ఉద్యోగ నియామక పరీక్షల షెడ్యూల్‌ను యూపీఎస్సీ ఈ చార్ట్‌లో పేర్కొంది. ఆయా పోస్టులకు నోటిఫికేషన్, దరఖాస్తుల స్వీకరణ, కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించే తేదీలను ఈ క్యాలెండర్‌లో పొందుపరిచింది. అప్పటి పరిస్థితులను బట్టి ఈ తేదీల్లో మార్పులు ఉండొచ్చని తెలిపింది. యూపీఎస్సీ పరీక్షల క్యాలెండర్‌ను ఈ కింది డాక్యుమెంట్‌లో చూడొచ్చు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

## నిందితులపై సైబర్ టెర్రరిజం సెక్షన్లు నమోదు

**ముందడుగు క్రైం:**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితులపై దర్యాప్తు బృందం సైబర్ టెర్రరిజం సెక్షన్లు నమోదు చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐటీ యాక్ట్ 66(ఎఫ్)ను పోలీసులు ప్రయోగించనున్నారు. దీనిపై పోలీసులు నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేయనున్నారు. ఈ కేసులో అరెస్టయిన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న బెయిలు పిటిషన్‌పై వాదనలు బుధవారం పూర్తయ్యాయి. ఇరువర్గాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండులో ఉన్న ప్రణీత్‌రావు, తిరుపతన్న, భుజంగరావు.. తమకు బెయిలు మంజూరు చేయాలంటూ నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టగా..పోలీసుల తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ



కీలక దశలో ఉన్న సమయంలో నిందితులకు బెయిలు మంజూరు చేస్తే సాక్షుల్ని ప్రభావితం చేస్తారని పేర్కొన్నారు.

# మెదక్ ఎంపీ బరిలో జర్నలిస్ట్ నామినేషన్

## గులాబీ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తానని వెల్లడి

**ముందడుగు మెదక్ :**

మెదక్ పార్లమెంట్ స్థానానికి సీనియర్ జర్నలిస్ట్ మారేపల్లి లక్ష్మణ్ నేత గురువారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ గట్టి పట్టున్న మెదక్ లో, ఆ పార్టీ గెలుపు ఆశలు ఉన్న ఈ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడించడమే లక్ష్యంగా నామినేషన్ దాఖలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం తీసుకువచ్చిన సువిధ పోర్టల్ ద్వారా ఈనెల 22న ఆన్ లైన్ నామినేషన్ వేసిన మారేపల్లి లక్ష్మణ్ ఫిజికల్ గా మెదక్ కలెక్టరేట్ కు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను నిధులు, నియామకాలు, జలాలు లేకుండా ఎలా ప్రజలను మోసం చేశారో ప్రచారంలో ప్రజల చెంతకు తీసుకువెళతామని పేర్కొన్నారు. మారేపల్లి లక్ష్మణ్ కు పలు జర్నలిస్టు సంఘాలు, కుల సంఘాలు, బీసీ సంఘాలు మద్దతు ప్రకటించాయి.




# బ్యాండేజ్ ఎక్కువ రోజులు ఉంటే సెప్టిక్ అవుద్ది

## జగన్ అన్నా, ఒక డాక్టర్‌గా సలహా ఇస్తున్న

**ముందడుగు ఆంధ్రప్రదేశ్:**

బ్యాండేజ్ ఎక్కువ రోజులు ఉంటే సెప్టిక్ అవుతుందని వైఎస్ వివేకా కుమార్తె సునీత జగన్‌కు సూచించారు. వైద్యులు సరైన సలహా ఇవ్వలేదన్న ఆమె జగన్ త్వరగా బ్యాండేజ్ తీయాలని ఒక డాక్టర్‌గా సలహా ఇస్తున్నట్టు చెప్పారు. గాలి తగిలితేనే గాయం త్వరగా మానుతుందన్నారు. నామినేషన్ సందర్భంగా సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై సునీత స్పందించారు. పులివెందులలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. జగన్ చేసిన వ్యాఖ్యల్లో వివేకాపై ద్వేషం కనిపిస్తోంది. ఏం పాపం చేశారని ఆయనపై మీకు ఇంత ద్వేషం. మీ కోసం త్యాగం చేశారు కాబట్టే.. వివేకాపై కోపమా? సీఎం జగన్‌కు న్యాయవ్యవస్థ, సీబీఐపై నమ్మకం లేదు. ఏ వ్యవస్థపై నమ్మకం ఉందో చెప్పాలి. హత్యపై మాట్లాడవద్దంటూ కోర్టు ఆర్డర్ తెచ్చిన వాళ్లే మాట్లాడుతున్నారు. సీబీఐ నిందితులు అని చెప్పిన వాళ్లకు ఓట్లు వేయవద్దు. తప్పు చేసి ఉంటే నాకైనా, నా భర్తకైనా శిక్ష పడాల్సిందే. అవినాష్‌రెడ్డి చిన్న పిల్లోడని చెబుతున్నారు.. ఎంపీ పదవులు పిల్లలకు ఇస్తారా? సీబీఐ నిందితులు అన్న వాళ్లను జగన్ ప్రోత్సహిస్తున్నారు. ఐదేళ్లుగా నా తండ్రి హత్యపై పోరాడుతుంటే రాజకీయాలు అంటగడుతున్నారు. సీఎంను ప్రాధేయపడుతున్నా.. ఇప్పటికైనా నా పోరాటానికి సహాయం చేయండి'' అని విజ్ఞప్తి చేశారు.



ముందడుగు
శుక్రవారం,
26-4-2024,
హైదరాబాద్

# కొత్త ఆవిష్కరణలే యాక్సెస్ మెడిటెక్ లక్ష్యం

## ఘనంగా ఇన్సూర్‌టెక్ లీడర్ 17వ వార్షికోత్సవం




**ముందడుగు హైదరాబాద్:**

ఇన్సూర్‌టెక్ రంగంలో అగ్రగామిగా ఉన్న యాక్సెస్ మెడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని గండిపేటలోని గోల్కొండ రిసార్ట్‌లో తన భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలను ప్రకటించడం ద్వారా తన 17వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సయ్యద్ ఐజాజుద్దీన్, డైరెక్టర్ నగీనా నర్గీస్, చీఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆఫీసర్ మీర్జా ముంతాజ్ అలీ బేగ్ మీడియాను ఉద్దేశించి కంపెనీ విజయగాథ మరియు భవిష్యత్తు ప్రణాళికలను పంచుకున్నారు.

వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సయ్యద్ ఐజాజుద్దీన్ మాట్లాడుతూ "మేము మా 17వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా మా ప్రతిష్టాత్మక విస్తరణ ప్రణాళికలను ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాడ్యూల్‌లను కలిగి ఉన్నాము. తదుపరి త్రైమాసికంలో 30 నుండి 40% మంది ఉద్యోగులను నియమించుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో యాక్సెస్ మెడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ డెలివరీ హెడ్ సాయి మేఘన కొలనుపాక మరియు సంస్థ యొక్క ఇతర ముఖ్య సభ్యులు కూడా పాల్గొన్నారు





# అట్టహాసంగా జెడీ లక్ష్మినారాయణ నామినేషన్

## జై భారత్ నినాదాలతో సాగిన ప్రచార ర్యాలీ

**ముందడుగు విశాఖపట్నం:**

విశాఖపట్నం ఉత్తర నుంచి జై భారత్ పార్టీ అధ్యక్షులు మాజీ సిబిఐ జెడి లక్ష్మినారాయణ గురువారం ఉదయం 11:00 గంటలకు నామినేషన్ వేశారు. వైజాగ్ ఉత్తరంలో ఉన్న జై భారత్ పార్టీ కార్యాలయానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అక్కడి నుంచి భారీ ర్యాలీతో సీతమ్మధారలోని తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్ సంధర్భంగా ఆ ప్రాంతమంతా జన సంద్రంగా మారింది. ర్యాలీగా వెళుతున్న లక్ష్మినారాయణకు ప్రజలు వాడవాడలా బ్రహ్మరథం పట్టారు. నామినేషన్ వేసిన అనంతరం లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతిని రూపుమాపి, ప్రజలకు అవినీతి రహిత పాలన అందించాలనేదే తమ ప్రధాన కర్తవ్యమన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారు సమస్యలతో ఇబ్బందిలేని పరిపాలన అందించడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. జై భారత్, జైజై భారత్ అనే నినాదాలు చేస్తూ, లక్ష్మినారాయణను గెలిపించి నీతివంతమైన రాజకీయాలకు శ్రీకారం చుడుతామని కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలతో కదిలారు.



# ఉచితాలు, ఆర్థిక ప్రోత్సాహకాలు మహిళలకేనా..

- పురుషులపై వివక్ష పాటిస్తున్నారంటూ నిరసన
- మహిళలు 'ఓటు బ్యాంకు', పురుషులు 'ట్యాక్స్ బ్యాంకు'నా

**ముందడుగు జాతీయం:**

దేశంలో మహిళలకు మాత్రమే ఉచితాలు, ఆర్థిక ప్రోత్సాహకాలు అంటూ లోక్‌సభ ఎన్నికల వేళ వాళ్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ ప్రయత్నాలు చేయడాన్ని సేవ్ ఇండియన్ ఫ్యామిలీ ఫౌండేషన్ (ఎస్ఐఎఫ్ఎఫ్) తీవ్రంగా వ్యతిరేకించింది. దీనిపై ఆ సంఘం సభ్యులు మంగళవారం పలు చోట్ల తమ అండర్‌వేర్‌లను తగులబెట్టి నిరసనలు వ్యక్తం చేశారు. సగం కాలిన డ్రాయర్లను కాంగ్రెస్ పార్టీకి పంపిస్తామని కూడా చెప్పారు. ఒక్క మహిళలకు మాత్రమే పథకాలు ప్రకటిస్తూ.. పురుషులపై వివక్ష పాటిస్తున్నారని ఎస్ఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు రాజేశ్ వఖారియా అన్నారు. ఇది విభజన, సామాజిక అశాంతికి దారితీస్తుందని పేర్కొన్నారు. మహిళలను 'ఓటు బ్యాంకు'గా, పురుషులను 'ట్యాక్స్ బ్యాంకు'గా చూడటం రాజకీయ పార్టీలు మానుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో చట్టాలు పురుషులకు వ్యతిరేకంగా, మహిళా పక్షపాతంగా ఉన్నాయని ఎస్ఐఎఫ్ఎఫ్ వాదిస్తున్నది. పురుషులపై వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నది.



# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

**ముందడుగు హైదరాబాద్:**

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో రావిర్యాల నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తెలంగాణకు చెందిన యాట పునీత్ కుమార్ గ్రూప్ సబ్జక్ట్స్ మ్యాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో వంద శాతం ఫలితాలు సాధించి 470 మార్కులకు 466, ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు చెందిన ఎం. చాణిక్య శ్రీనివాస్ గ్రూప్ సబ్జెక్టులు మాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో వంద శాతం ఫలితాలు సాధించి 470 మార్కులకు 466, కే మేఘ సుజయ్ గ్రూప్ సబ్జెక్టులు మాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో వంద శాతంతో 470 మార్కులకు 463 మార్కులు తో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. వీరితో పాటు కర్నూలు జిల్లాకే చెందిన కటిక హబీబుల్లా 470 మార్కులకు 460 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఉత్తమ మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించింది.



# లుక్కే కాదు.. రేటు కూడా టాప్

సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ వరుస సినిమాలతో దూసుకెళ్తుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాల కన్నా అమ్మడికి ఛాలెంజింగ్ రోల్స్ లో చేయడమే చాలా ఇష్టంగా అనిపిస్తుంది. కెరీర్ లో తనని నిలబెట్టిన ప్రతి సినిమాలో కీర్తి తన బెస్ట్ పర్ఫార్మెన్స్ తో మెప్పించింది. మహానటి సినిమాతో నేషనల్ అవార్డు సైతం అందుకున్న కీర్తి సురేష్ ప్రతి సినిమాకు తన మొదటి సినిమాలానే కష్టపడుతుంది. తెలుగు, తమిళంలో స్టార్ హీరోల సరసన నటిస్తున్న కీర్తి సురేష్ ప్రయోగాలకు కూడా పెద్ద పీట వేస్తుంది. ఇక ఈ మధ్యనే బాలీవుడ్ ఆడియన్స్ కు కూడా తన టాలెంట్ చూపించాలని అక్కడ అడుగు పెట్టిన కీర్తి సురేష్ అక్కడ కూడా రాణించాలని చూస్తుంది. సినిమాలే కాదు సినిమాల గ్యాప్ లో కీర్తి సురేష్ ఫోటో షూట్స్ తో కూడా ఆడియన్స్ ను అలరిస్తుంది. లేటెస్ట్ గా కీర్తి సురేష్ శారీ లుక్ లో సర్ ప్రైజ్ చేసింది. స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు వెడ్డింగ్ రిసెప్షన్ లో కీర్తి సురేష్ శారీలో కనిపించింది. ఆ తర్వాత అదే శారీ లుక్ తో కొన్ని ఫోటో షూట్స్ చేసింది. డిజైనర్ శారీగా కనిపిస్తుండగా అందులో కీర్తి సురేష్ ఎంతో ముద్దొస్తుంది. అంతేకాదు ఈ శారీ ధర కూడా ఇదే అంటూ సోషల్ మీడియాలో ఒక న్యూస్ హడావిడి చేస్తుంది. శంకర్ కూతురు వెడ్డింగ్ రిసెప్షన్ లో కీర్తి సురేష్ కట్టుకున్న శారీ అక్షరాల 2,99,000 రూపాయలని టాక్. అంటే 3 లక్షల రూపాయల ఖరీదైన శారీలో కీర్తి సురేష్ దర్శనమిచ్చింది.

# మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారు

## ఐదేళ్లలో వైకాపా ఏపీని వెనక్కి తీసుకెళ్లింది ● విజయవాడలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్

**ముందడుగు విజయవాడ:**

ఏపీని వైకాపా ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఎంతో వెనక్కి తీసుకెళ్లిందని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

మద్యం, ఇసుక మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన నిధులను వృథా చేశారని ఆరోపించారు. మోదీ ప్రభుత్వంలో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం మారబోతోందని చెప్పారు. ప్రతి నెలా దేశంలో ఉన్న పేదలందరికీ ఉచిత రేషన్ అందిస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ నీరు అందించే ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ముద్రా యోజన పథకం ద్వారా స్టార్టప్ కంపెనీలకు చేయూతనిస్తున్నట్లు పీయూష్ గోయల్ వివరించారు.

